


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY | సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ | మంగళవారం | 15-04-2025 | ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ | సంపుటి : 07 | సంచిక : 68 | పేజీలు : 4 | వెల : రూ 2-00

## బీఆర్ఎస్ సభకు ఆటో యూనియన్ మద్దతు

హైదరాబాద్,తెలంగాణ భవన్ లో వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆటో సంఘాలు మద్దతు పలికాయి. సభ కోసం 26వేల విరాళం చెక్కును కేటీఆర్ కు ఆటో డ్రైవర్ల యూనియన్ అందించింది. ఆటో డ్రైవర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. ఆటో డ్రైవర్లు కష్టాలలో ఉన్నారు. మీకు మేము అండగా ఉంటాము. మీ నుంచి ఇంత పెద్ద సహాయం వద్దని, చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఈ సహాయం చేయాలని ఆ చెక్కును మళ్ళీ ఆటో డ్రైవర్ల యూనియన్ కు కేటీఆర్ అందచేసారు. మీ కష్టాలు పోవాలంటే కాంగ్రెస్ పోవాలని ఆటో డ్రైవర్లకు అయన సూచించారు.

# సన్నబియ్యంతో సహపంక్తి భోజనం..

### మహిళకు సీఎం అభినందనలు



హైదరాబాద్, ఏప్రిల్ 14: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్ రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీల్లో ఒకటి. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా.. సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా ఆమె చేసిన ఓ పనితో స్వయంగా ముఖ్యమంత్రి అభినందలను పొందింది. ఇంతకీ సిద్ధిపేట మహిళ ఏం చేసింది... సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు ఏంటో ఇప్పుడు చూద్దాం.సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని అభినందించారు సీఎం. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా తెలియజేశారు సీఎం రేవంత్.'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మికి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.కాగా.. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 24 లక్షల టన్నుల సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ కూడా ఇచ్చింది. రైతుల నుంచి తీసుకున్న సన్న వడ్లను మిల్లింగ్ చేయించి ఆ బియ్యాన్ని ఉగాది పర్వదినం నుంచి రేషన్‌కార్డు ద్వారా పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులతో కలిపి 91.19 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ పథకం ద్వారా దాదాపు 2.82 కోట్ల మంది లబ్ధిపొందనున్నారు.

# వక్ఫ్ నిబంధనలను స్వార్థం కోసం కాంగ్రెస్ మార్చేసింది: మోదీ



హిసార్: వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు.వక్ఫ్ ప్రాపర్టీగా లక్షలాది హెకార్టులు ఉన్నాయని మోదీ చెప్పారు. "వక్ఫ్ ఆస్తులను నిజాయితీగా ఉపయోగిస్తే ముస్లిం యువత బతకుతెరువు కోసం సైకిల్ పంక్చర్లు వేసుకోవాల్సి అవసరం లేదు. ఈ ఆస్తుల వల్ల కొందరు ల్యాండ్ మాఫియా మాత్రమే లబ్ధి పొందుతున్నారు. ఈ మాఫియా దళితులు, వెనుకబడిన వర్గాలు, వితంతువుల భూములు లూటీ చేస్తున్నారు. వక్ఫ్ చట్టంలో మార్పుల తర్వాత పేదల భూముల లూటీలు ఆగిపోతాయి. కొత్త వక్ఫ్ చట్టంతో గిరిజనులకు చెందిన భూముల జోలికి వక్ఫ్ బోర్డు వెళ్లలేదు. పేద ముస్లింలు, పస్మాండ ముస్లింలు తమ హక్కులను పొందగలుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం" అని మోదీ అన్నారు.హర్యానాలోని హిస్సార్ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి సోమవారంనాడు ప్రారంభించారు. రాష్ట్ర అభివృద్ధి జర్నీలో ఈ విమానశ్రయం ఒక మైలురాయి కానుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. డాక్టర్ బీఆర్ అబేండ్కర్ జయంత్యుత్సవాన్ని స్మరించుకుంటూ, అంబేడ్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలు బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు ఆశయాలకు అనుగుణంగా ఉంటున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం రాజ్యాంగాన్ని ఒక ఆయుధంగా వాడుకుంటోందని విమర్శించారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారం నిలబెట్టుకునేందుకు రాజ్యాంగానికి పాతర వేసిందని, రాజ్యాంగం సెక్యులర్ సివిల్ కోడ్ గురించి చెబితే కాంగ్రెస్ దానిని ఎప్పుడూ అమలు చేసిందే లేదని అన్నారు. ఈరోజు ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తున్నామని అన్నారు. దురదృష్టవశాత్తూ కాంగ్రెస్ దీనిని వ్యతిరేకిస్తోందన్నారు.రిజర్వేషన్ ప్రయోజనాలను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు చేరుతున్నాయా అనేది కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకున్నా పాపాన లేదని మోదీ విమర్శించారు. అంబేడ్కర్ జీవించి ఉండగా ఆయనను కాంగ్రెస్ పదేపదే అవమానించిందని చెప్పారు. రెండుసార్లు ఆయన ఓడిపోయేలే చేసిందని అన్నారు. అంబేడ్కర్ మరణం తర్వాత కూడా ఆయన జ్ఞాపకాలు చెరిపేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. సమానత్వం కోసం బాబాసాహెబ్ పాటుపడితే, కాంగ్రెస్ ఓట్ బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందన్నారు. మతప్రాతిపదికన రిజర్వేషన్లకు అంబేడ్కర్ వ్యతిరేకమని, కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలతో ముస్లింలకు కూడా నష్టమే జరుగుతోందన్నారు. కొంతమంది ఛాందసవాదులు సంతోషంగా ఉండేలా చేయడం వల్ల సమానంలోని తక్కిన వారంతా నిరక్షరాస్యులుగా, పేదలుగా మిగిలిపోతారని, వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానమే అందుకు అతిపెద్ద నిదర్శనమని విమర్శించారు.

# ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల.. ఇకపై ఉద్యోగాల్లో



హైదరాబాద్, ఏప్రిల్ 14: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ జీవోవిడుదలైంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సర్కార్ ఈ జీవోను విడుదల చేసింది. ఈనెల 8న దీనికి సంబంధించిన బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సర్కార్ పంపించగా.. అందుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇప్పటి వరకు ఒకే విధంగా అమలైన రిజర్వేషన్లు ఇకపై వర్గీకరణ ప్రకారం అందించనున్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా అధికారులు గెజిట్ విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 59 ఉప కులాలను మూడు గ్రూపులకు విభజించారు. గ్రూప్ ఏలో 15 ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గ్రూప్ బీలో 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ సీలో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎస్సీ వర్గీకరణ అమలు అయిన నేపథ్యంలో ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను ఈ గ్రూపుల ప్రాధాన్యత ఆధారంగా భర్తీ చేయనున్నారు.ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఎస్సీ వర్గీకరణ అమలులోకి వస్తుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవోను సీఎంకు అందజేశామన్నారు. ఎస్సీ వర్గీకరణను ఏ పార్టీ ముందుకు తీసుకువెళ్లలేదన్నారు. అసెంబ్లీలో చర్చకే పరిమితం అయ్యాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే తాము కీలక అడుగు ముందుకేశామన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు ఉద్యోగ నోటిఫికేషన్ వేయమని చెప్పామన్నారు. చెప్పినట్లే ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు.రేపు కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై ఉద్యోగ భర్తీపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదిక మేరకే రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జీవో నంబర్ 9ని విడుదల చేశామన్నారు. ఈ క్షణం నుంచే వర్గీకరణ అమలు అవుతుందన్నారు. రూల్స్ కోసం జీవో నంబర్ 10ని విడుదల చేశామన్నారు. రాబోయే జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ పెంచుతామన్నారు

# బీఆర్ఎస్, బిజెపి పక్షాలు రాష్ట్రంలో రాజకీయ అరాచకత్వం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి



మంచిర్యాల,ఏప్రిల్14:కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, బిసి కుల గణన, ఎస్సీ వర్గీకరణతో దళితులు, బీసీలు, గిరిజనులు లాభపడడం ఇష్టం లేని, రాష్ట్రంలో ఆర్థిక సామాజిక విధ్వంసం సృష్టించిన పెద్దలు, బీఆర్ఎస్, బిజెపి పక్షాలు రాష్ట్రంలో రాజకీయ అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి, రాష్ట్రంపై విషం కక్కుతున్నారని విరుచుకుపడ్డారు. సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం బీసీ కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ వంటి పెద్ద కార్యక్రమాలు చేపట్టింది వాటిని అడ్డుకోలేక బీ ఆర్ఎస్ , బిజెపి నేతలు రాజకీయ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నాడు పీవీ నరసింహారావు ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూసంస్కరణలు చేపట్టగా దానిని అడ్డుకునేందుకు జై ఆంధ్ర ఉద్యమం తెచ్చారని, అదే తరహాలో ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్, బిజెపి రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. కుల గణన ద్వారా ఎవరి జనాభా ఎంతో గుర్తించి సంక్షేమ ఫలాలు పంచుతాం, సామాజిక పరివర్తన కాంగ్రెస్ సిద్ధాంతం ఇదే నిర్ణయంతో సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం బీ ఆర్ఎస్, బిజెపి నేతల తరం కాదని అన్నారు.

**రాష్ట్రంపై విషం కక్కుతున్నారు**

**సామాజిక పరివర్తన కాంగ్రెస్ సిద్ధాంతం**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడం బి ఆర్ ఎస్, బిజెపి వల్ల కాదు**

**బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్లను ప్రారంభిస్తాం నీళ్లు ఇస్తాం**

**మంచిర్యాల బహిరంగసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

సామాజిక పరివర్తన కోసం కుల గణన సర్వే చేసి వదిలి పెట్టలేదని అసెంబ్లీలో తీర్మానం చేసి దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ధర్నా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశ సంపద పదిమంది క్రోనీ క్యాపిటల్స్ చేతిలో బందీ అయిందని దానిని బద్దలు కొట్టి దేశ ప్రజలకు పంచాలని ఇటీవల గుజరాత్ లో రాహుల్ గాంధీ తీర్మానం చేశారని వివరించారు.రాహుల్ గాంధీ దార్శనికుడు,అదానీ అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్స్ దేశ సంపదను దోపిడీ చేస్తున్న విషయాన్ని భారత్ జోడోయాత్ర ద్వారా దేశ ప్రజలకు చాటి దిశా నిర్దేశం చేశారని వివరించారు.సంపద సృష్టించాలి ప్రజలకు పంచాలన్న రాహుల్ గాంధీ మాటకు కట్టుబడి రాష్ట్ర క్యాబినెట్ మొత్తం పనిచేస్తుందన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించి సాగునీరు అందిస్తాం అన్నారు. సాధారణ ఎన్నికల ముందు ఇదే ఏప్రిల్ 14న మంచిర్యాల కేంద్రంలో తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సభకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరై సాధారణ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుందని ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు పిసిసి అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేతగా తాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించగా స్థానికులు చూపిన ఆదరణను మర్చిపోలేం అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రతి పాఠశాలను25 ఎకరాల్లో 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం, రాష్ట్రంలో ఒకేసారి 58 పాఠశాలల నిర్మాణానికి 11,600 కోట్లు ఒకేసారి విడుదల చేశాం. దేశ చరిత్రలో ఎక్కడ ఇలాంటి సంఘటన జరగలేదన్నారు. అటవీ హక్కుల కింద గిరిజనులకు భూములు పంపిణీ చేస్తే గత పాలకులు మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టిన సంఘటనలు ఉన్నాయి. మేము అడవి బిడ్డల కోసం 12,500 కోట్లతో ఇందిరా గిరి జలవికాసం పథకం చేపడుతున్నామని ఈ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ద్వారా పంపుసెట్ల నిర్వహణ, డ్రిప్పు, స్ప్రింక్లర్లను వినియోగించి గిరిజన రైతుల ద్వారా అవకాడో, వెదురు వంటి పంటలు సాగు చేయిస్తాం అన్నారు. 10 సంవత్సరాల పాలనలో టిఆర్ఎస్ మహిళలను మరిచిపోయింది. మేం అధికారంలోకి రాగానే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని నిర్ణయించాం. ఐదు సంవత్సరాల్లో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నము. అందులో భాగంగా మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21 వేల కోట్లు వడ్డీ లేని రుణం కింద అందించాం. మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు 1000 మెగావాట్ల ఒప్పందం కుదుర్చుకుందామని తెలిపారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన



మంథని ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్) రాజ్యాంగ స్పూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు.ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సులభంగా వాహన మూమెంట్ ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.బగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు.

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**

**-రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి**

**-మంథని పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు**

**-101 కోట్ల 90 లక్షల రూపాయల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

# సంపాదకీయం

మంగళవారం 15-04-2025

## ముర్షిదాబాద్‌లో ఏం జరుగుతోంది

వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. సెంట్రల్ బెంగాల్ జిల్లా అయిన ముర్షిదాబాద్‌లో పరిస్థితులు అదుపు తప్పాయి. ఈ హింసాత్మక ఘటనలో ముగ్గురు మరణించారు.మరణించిన వారిని ఎజాజ్ అహ్మద్ (17), హర్‌గోవింద్ దాస్ (65), చందన్ దాస్(35)గా గుర్తించినట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.హర్‌గోవింద్, చందన్‌లు తండ్రికొడుకులని.. వీరు మేకల వ్యాపారం చేస్తూ చాలీచాలని సంపాదనతో జీవిస్తున్నారని పొరుగింటి వారు చెప్పారు.ఈ హింసాత్మక ఘర్షణల్లో పలువురికి గాయాలయ్యాయి. ఇప్పటి వరకు 150 మందిని పైగా అరెస్ట్ చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి చెప్పినట్లు వార్తా సంస్థ పీటీఐ రిపోర్టు చేసింది.ప్రజలు శాంతియుతంగా ఉండాలంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరారు. "రాజకీయ ప్రయోజనాల కోసం అల్లర్లను ప్రేరేపించవద్దు" అని తన ఎక్స్ హ్యాండిల్‌లో అభ్యర్థించారు.ఈ హింసాత్మక ఘర్షణల తర్వాత, రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని పార్టీలు మతాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఆరోపించింది.సుమారు 26 వేల మంది స్కూల్ టీచర్లు తమ ఉద్యోగాలను పోగొట్టుకున్న విషయం నుంచి ప్రజల దృష్టి మళ్లించి, ఓటు బ్యాంకును పొందేందుకు టీఎంసీనే ఈ హింసను ప్రేరేపిస్తుందని ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రత్యారోపణ చేసింది.బెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు.రాష్ట్రానికి తక్షణమే కేంద్ర భద్రత బలగాలను పంపించాలని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది.జిల్లాకు కేంద్ర భద్రతా బలగాలను పంపించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది.బెంగాల్ ఉన్నతాధికారులతో కేంద్ర హోం శాఖ కార్యదర్శి మాట్లాడినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ రిపోర్టు చేసింది. అవసరమైన సాయమంతా అందిస్తామని హోం శాఖ కార్యదర్శి తెలిపినట్లు పేర్కొంది.ముర్షిదాబాద్‌లోనే 300 మంది బీఎస్ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు హోం శాఖ కార్యదర్శి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు అదనంగా బలగాలను అక్కడకు పంపించినట్లు తెలిపారు.వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి.ఉత్తర బెంగాల్‌ను దక్షిణ బెంగాల్‌తో అనుసంధానించే జాతీయ రహదారి 12పై ఉన్న సజూర్ మోర్ ప్రాంతంలో, ధులియాన్ మున్సిపాలిటీకి చెందిన జఫ్రాబాద్ పట్టణంలో నెలకొన్న హింసాత్మక ఘర్షణల్లో ముగ్గురు చనిపోయారు.ఈ రెండు ప్రాంతాలు బంగ్లాదేశ్ సరిహద్దులో ముర్షిదాబాద్ జంగీపూర్ సబ్‌డివిజన్‌లో ఉన్నాయి."17 ఏళ్ల ఎజాజ్ అహ్మద్‌కు సజూర్ మోర్‌లో బుల్లెట్ తగిలింది. వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. అహ్మద్ చనిపోయారు." అని బెంగాలీ వార్తా పత్రికకు ముర్షిదాబాద్‌కు చెందిన ఒక సీనియర్ జర్నలిస్ట్ చెప్పారు."శనివారం ఉదయం జఫ్రాబాద్‌లో తండ్రి, కొడుకు మృతదేహాలను గుర్తించారు. వారి శరీరాలపై గాయాల గుర్తులు ఉన్నాయి. ఈ గుర్తులు బట్టి వారు హత్యకు గురైనట్లు తెలుస్తోంది" అని తెలిపారు.అహ్మద్‌ను ఎవరు చంపారో ఇప్పటి వరకు పోలీసులు ధ్రువీకరించలేదు. దాస్ కుటుంబ సభ్యుల మరణంపైనా రకరకాల కథనాలు వస్తున్నాయి.స్వీట్ల తయారీదారు హేమంత్ దాస్ దిఘ్రీలో ఉంటుంటారు. ఇది జఫ్రాబాద్‌కు పక్కనే ఉంటుంది. తాను హర్‌గోవింద్ దాస్ ఇంటికి వెళ్లినట్లు హేమంత్ దాస్ చెప్పారు.తండ్రీకొడుకులను ఎందుకు హత్య చేశారో తెలియడం లేదని హేమంత్ దాస్ ఫోన్‌లో ఒక జర్నలిస్టుతో చెప్పారు." వారిది (దాస్ కుటుంబం) మేకల వ్యాపారం చేసే చిన్న కుటుంబం. ఎందుకు వారిని లక్ష్యంగా చేసుకున్నారో నాకు తెలియడం లేదు" అని హేమంత్ దాస్ అన్నారు.తొలుత రాళ్లు రువ్వారు. ఆ తర్వాత వారి ఇంటిపై కొందరు వ్యక్తులతో ఉన్న గుంపు దాడి చేసింది. వారిని దోచుకునేందుకు ప్రయత్నించింది. దాస్ కుటుంబం ప్రతిఘటించినప్పుడు, ఆ గుంపు వారిని కొట్టి చంపేసింది" అని హేమంత్ దాస్ చెప్పారు.రెండు వర్గాల మధ్య ఘర్షణల్లో తండ్రి, కొడుకు చనిపోయారని మరో స్థానిక జర్నలిస్టు చెబుతున్నారు.ప్రార్థనల తర్వాత నిరసనలు పెద్దఎత్తున జరిగినప్పటికీ ప్రశాంతంగా సాగాయి. జాతీయ రహదారి వైపు దాక్ బంగ్లా మోర్ వైపుగా యాంటీ-వక్ఫ్ ర్యాలీలు కొనసాగాయి. హిందువులు ఎక్కువగా ఉండే ఘోస్ పారాను దాటుతున్నప్పుడు ర్యాలీల్లో ఒకదానిలో చిన్నపాటి గొడవ జరిగింది.మొదట రాళ్లను అవతలి వర్గమే రువ్విందంటూ రెండు వర్గాలూ పరస్పరం ఆరోపించుకున్నాయి. జాతీయ రహదారిపై ఉన్న నిరసనకారులకు ఈ విషయం తెలియగానే, అల్లర్లు జరిగాయి. దుకాణాలను ధ్వంసం చేశారు." అని ఆయన చెప్పారు.ఘర్షణలలో చాలా వాహనాలు మంటల్లో కాలిపోయాయి. ఆస్తుల ధ్వంసమయ్యాయి. రతన్‌పూర్‌లోని ఆలయం, శివమందిర్ ప్రాంతంలోని మసీదును లక్ష్యంగా చేసుకుని ఈ అల్లర్లు జరిగాయి.జఫ్రాబాద్‌లో ఘర్షణలు నెలకొనడం దురదృష్టకరం. ఎందుకంటే, హిందువులు, ముస్లింలు ఇక్కడ ఎప్పుడూ శాంతియుతంగా జీవిస్తుంటారు. ఈ ఘర్షణల నుంచి ఆలయాన్ని రక్షించేందుకు రతన్‌పూర్‌లో శాంతి సమావేశాన్ని రెండు వర్గాలు ప్రతినిధులు నిర్వహించారు" అని ఒక టీచర్ తెలిపారు.2011 జనగణన ప్రకారం, ముర్షిదాబాద్‌లో 66 శాతానికి పైగా ముస్లిం జనాభా. తాజాగా జరిగిన అన్ని ఎన్నికల్లో దాదాపు ప్రతి సీటును తృణమూల్ కాంగ్రెస్ చేజిక్కించుకుంది.ముర్షిదాబాద్‌లో ఉన్న ముగ్గురు ఎంపీలు కూడా అధికార పార్టీకి చెందినవారే. రాష్ట్ర అసెంబ్లీలో ముర్షిదాబాద్ నుంచి 22 సభ్యులు ఉండగా అందులో 20 మంది టీఎంసీకి చెందినవారే.ఉత్తర ముర్షిదాబాద్ ప్రాంతంలో ఈ హింసాత్మక ఘర్షణలు జరిగాయి. ఈ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలందరూ తృణమూల్ కాంగ్రెస్‌వారే.

# రాణా దొరికాడు..మరి హెడ్లీ ఎక్కడ

ముంబై, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్) 2008 ముంబై ఉగ్రవాద దాడులలో కీలక కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పగించిన నేపథ్యంలో.. మరొక ప్రధాన కుట్రదారుడు డేవిడ్ హెడ్లీని ఎప్పుడు తీసుకువస్తారనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతోంది. అయితే అతడిని భారతదేశానికి తీసుకురావడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది.ముంబై దాడులకు ముందు.. ఆ కుట్రలో కీలక పాత్ర పోషించిన డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబైలో రిక్కీ నిర్వహించాడు.రాణాను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పగించేంది. కానీ హెడ్లీని అప్పగించడానికి అమెరికా సిద్ధంగా లేదని తెలుస్తోంది. దీనికి చట్టపరమైన, దౌత్య, వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని గూఢచారి వర్గాలు వెల్లడించాయి. 2010లోనే హెడ్లీ తనను భారత్, పాకిస్తాన్, డెన్మార్క్ దేశాలకు అప్పగించకూడదని అమెరికా అధికారులతో ఒప్పందం చేసుకున్నట్లు తెలియజేశారు. ఇది చట్టబద్ధమైన ఒప్పందమని.. రాణా వంటి కుట్రదారులకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చినందుకు బదులుగా అతనికి మరణశిక్ష నుంచి తప్పించుకున్నాడని ఆ వర్గాలు వివరించాయి. ముంబై దాడులలో తన పాత్ర, లష్కర్-ఎ-తోయిబా, పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధాల గురించి అతను అంగీకరించిన నేపథ్యంలో.. అమెరికా గూఢచారి సంస్థలకు అతను కీలకంగా మారాడుహెడ్లీని భారతదేశానికి అప్పగించడం వల్ల తమ దేశ గూఢచార కార్యకలాపాలు, ప్రస్తుత విచారణలకు అడ్డంకులు ఏర్పడతాయని అమెరికా భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎఫ్‌బిఐ వంటి అమెరికన్ గూఢచారి సంస్థలతో అతనికి సంబంధాలు ఉన్నాయి. అతను గతంలో వాటికి రహస్య సమాచారం చేరవేస్తూ సీక్రెట్ ఇన్‌ఫార్మర్ గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబై దాడి సమాచారం ముందుగానే అమెరికా గూఢచారి సంస్థల దృష్టికి వచ్చిందని, కానీ దానిని నివారించడానికి అమెరికా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీక్ అయిన డాక్యుమెంట్ల ద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హెడ్లీని అప్పగించడం వల్ల అమెరికా సమాచార సేకరణ పద్ధతులు, ఉగ్రవాది-ఇన్‌ఫార్మర్‌గా హెడ్లీ వ్యవహారం బహిర్గతం కావచ్చని పేర్కొన్నారు. ముందస్తు ఒప్పందం ప్రకారం అతనికి మరణశిక్ష విధించకూడదు. కానీ అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠిన వైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించలేదని గూఢచారి వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకులుగా మారాయి.ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్న సమయంలో అతనికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబై ఉగ్రదాడికి ముందు పాకిస్తానీ-అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీతో రాణా సంబంధం కలిగి ఉండేవాడని భారత విచారణ ఏజెన్సీ అయిన ఎన్ఐఏ తెలిపింది. 26/11 దాడికి ముందు 8 సార్లు హెడ్లీ భారతదేశానికి వచ్చాడని.. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబర్ 14న హెడ్లీ మొదటిసారి భారతదేశానికి వచ్చి రిక్కీ నిర్వహించాడని.. అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారతదేశానికి వచ్చినప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, మరొకసారి 66 సార్లు.. ఇలా అనేకసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహాయం చేశాడో ఎన్ఐఏ డాక్యుమెంట్లు స్పష్టంగా వివరించాయి.26/11 ముంబై దాడుల ప్రధాన కుట్రదారుడు తహవుర్ రాణాను భారత జైలులో వీఐపీ ట్రీట్మెంట్ ఇస్తూ.. బిర్యానీలు పెట్టి పోషించకూడదని, అతడిని ఉరితీయాలని దేశ ప్రజలు సోషల్ మీడియా వేదికల ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.వారిలో 2008లో ముంబై ఉగ్రవాద దాడుల నుండి అనేక మంది ప్రాణాలను కాపాడిన స్థానిక టీ విక్రేత 'చోటు చాయ్ వాలా' అలియాస్ మహ్మద్ తౌఫిక్ కూడా ఉన్నారు. ఉగ్రవాదులను అంతం చేయాలంటే దేశంలో కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవ్వుర్ రాణాకు ప్రత్యేక సెల్ లేదా, బిర్యానీ, ఇతర సౌకర్యాలు అందించాల్సిన అవసరం లేదన్నారు.

# దేశవ్యాప్తంగా హై అలెర్ట్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్) దేశంలో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇప్పటికే వక్ఫ్ చట్టానికి నిరసనగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు హింసాత్మక నిరసనలు చేస్తుండగా.. మరోవైపు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా తీరప్రాంతాల నగరాలు అప్రమత్తంగా ఉండాలని, అక్కడ గస్తీ చర్యలు ముమ్మరం చేయాలని సూచించింది.2008లో ముంబైలో జరిగిన 26/11 ఉగ్రదాడిలో ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ప్రవేశించి దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆ దాడిలో ప్రధాన సూత్రధారి, కరుడుగట్టిన ఉగ్రవాది అయిన లష్కరే ఉగ్రవాది తహవూర్ రాణాని ఇటీవలే అమెరికా నుంచి భారత ప్రభుత్వం ఇండియాకు తీసుకువచ్చింది. అతడిని ఎన్ఐఏ అధికారులు ప్రస్తుతం విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దేశంలో మరోసారి దాడులకు తెగబడవచ్చని నిఘా సంస్థలు కేంద్ర హోంశాఖకు నివేదిక సమర్పించాయి. దాంతో హోంశాఖ అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది.అయితే ఆ ఉగ్రవాదులలో కొంతమంది సరిహద్దుల దాటి భారతభూభాగంలో ప్రవేశించగా.. మరికొందరు సముద్ర మార్గాన దేశంలోకి చొరబడే అవకాశముందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఉగ్రదాడులు డ్రోన్లు, ఐఈడీ బాంబుల లాంటి భారీ పేలుడు చేసే పదార్థాల వాడకంతో జరగవచ్చని, సముద్ర తీర ప్రాంతాల్లో మరింత నిఘా అవసరమని సూచనలు ఇచ్చింది. అంతేకాకుండా, రైల్వే వ్యవస్థపై కూడా ఉగ్రదాడుల ప్రమాదం ఉన్న నేపథ్యంలో.. నిఘా సంస్థలు ప్రత్యేకంగా రైల్వే శాఖను కూడా హెచ్చరించాయి.వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి.రెండు రోజులుగా పెద్ద ఎత్తున జరిగిన ఆందోళనల నేపథ్యంలో ముగ్గురు ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం జరిగిన హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మరణించగా, శనివారం జరిగిన కాల్పుల్లో మరొకరు మృతిచెందినట్టు సమాచారం. మరణించిన ఇద్దరిలో తండ్రి కొడుకులు ఉన్నారని సమాచారం. ఈ విషయాన్ని లా అండ్ ఆర్డర్ శాఖకు చెందిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ జావేద్ షమీమ్ వెల్లడించారు. ముస్లింలు అధికంగా నివసించే ముర్షిదాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 118 మందిని అరెస్ట్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.వక్ఫ్ చట్ట వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మక రూపం తీసుకున్న నేపథ్యంలో.. కోల్‌కతా హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నిరసనాకారులను కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని, కేంద్ర బలగాలను మోహరించాలని ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా హింసాత్మక ఘటనలు నమోదైన జంగీపూర్ ప్రాంతంలో కేంద్ర బలగాలను తక్షణం దింపాలని స్పష్టంగా పేర్కొంది.ఈ పరిణామాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. వక్ఫ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని స్పష్టంగా తెలియజేశారు. "ప్రజలకు నా విజ్ఞప్తి ? రాష్ట్రంలోని అన్ని మతాలవారూ శాంతి పాటించండి. ఎవరూ ఉద్రిక్త పరిస్థితులను సృష్టించకండి. రాష్ట్రంలో ఏవైనా హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటే, ఆ ప్రభావం చివరకు ప్రజలపైనే ఉంటుంది. హింస ఏ వర్గానికి, మతానికి, కులానికీ మేలు చేయదు. ప్రతీ మనిషి జీవితం అమూల్యం, దాన్ని గౌరవించండి" అని ఆమె వ్యాఖ్యానించారు

# వారి జాడ కష్టమేనా

మహబూబ్ నగర్, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్)శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగిన యాభై రోజులు దాటుతున్నప్పటికి ఇంకా మృతదేహాల ఆచూకీ లభించలేదు. సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. ఎవరు ఏమీ చేయలేని పరిస్థితి. దేశంలో పేరుగాంచిన సంస్థలు రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్నా ఆశించిన స్థాయిలో పురోగతి లేదు. ఆరుగురి ఆచూకీ కోసం ఇంకా వెదుకులాట కొనసాగుతూనే ఉంది. పన్నెండు బృందాలు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ ముందడుగుపడటం లేదు. దీంతో లోపల చిక్కుకుపోయిన కార్మికుల కుటుంబాలు మాత్రం తమ వారి మృతదేహాలయినా దొరుకుతాయా? లేదా? అన్న అనుమానం వారిలో బయలుదేరి ఆందోళన వ్యక్తమవుతుంది.ఫిబ్రవరి 22వ తేదీన శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగింది. అందులో ఎనిమిది మంది చిక్కుకోగా అందులో రెండు మృతదేహాలను మాత్రమే ఇప్పటి వరకూ బయటకు తీసుకురాగలిగారు. 42 మంది ప్రాణాలతో బయటపడినా లోపల ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మార్చి 9వ తేదీన ఇంజినీర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం లభించింది. మార్చి 25న మరో ఇంజినీర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని బయటకు తేగలిగారు. మిగిలిన ఆరు మృతదేహాలు మాత్రం చిక్కడం లేదు. సహాయక బృందాలు మొత్తం మూడు షిఫ్ట్ లలో పనిచేస్తున్నప్పటికీ ఇప్పటికి కూడా సహాయక చర్యలు పూర్తి కాకపోవడంపై కార్మికుల బంధువులు పెదవి విరుస్తున్నారు.అయితే టీబీఎం మిషన్ శకలాల తరలింపు దాదాపు పూర్తి కావచ్చిందని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ 173 మీటర్ల వరకూ శిధిలాలను తొలగించామని, మిగిలిన ఎనభ మీటర్ల దూరంలోనే మృతదేహాలు ఉండవచ్చని సహాయక బృందాలు చెబుతున్నాయి. అక్కడకు వెళ్లాలంటే టన్నెల్ పైభాగం నుంచి నీటి ఊట వస్తుండంతో చర్యలకు ఆటంకంగా మారింది. డీ1 , డీ2 పాయింట్లుగా గుర్తించిన సహాయక బృందాలు ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. మట్టి, రాళ్లతో పాటు నీరు ఉబికి వస్తుండటంతో ప్రమాదకరంగా ఉన్న పరిస్థితుల మధ్య తవ్వకాలు జరపాలంటే కష్టంగా మారిందన్నది అధికారుల అభిప్రాయం. మిగిలిన ఆరుగురి మృతదేహాల కోసం గత కొద్దిరోజులుగా అన్వేషణ కొనసగుతుంది. పన్నెండు సంస్థలకు చెందిన రెస్క్యూ సిబ్బంది మూడు షిఫ్ట్ లలో నిరంతరం పనిచేస్తున్నారు. వీరికి జిల్లా యంత్రాంగంతో పాటు సిబ్బంది కూడా సహకరిస్తున్నారు. ఎలాగైనా మృతదేహాలను వెలికి తీసి బంధువులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. టన్నెల్ లో ఉన్న ప్రమాదకరమైన పరిస్థితులతో పాటు వివిధ రకాల ఆటంకాలు ఎదురవుతుండటంతో అడ్డంకిగా మారుతుందని సహాయక బృందాలు చెబుతున్నాయి.

అనేక సమస్యలు నిత్యం ఎదురవుతున్నప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో సహాయక బృందాలు మృతదేహాల వెలికితీతనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాయి.ప్రభుత్వం ఈ ఆపరేషన్ కోసం ప్రత్యేక అధికారిగా శివశంకర్ ను నియమించింది. ఒకవైపు సహాయక బృందాలను సమన్వయం చేసుకుంటూ మరొక వైపు ప్రభుత్వంతో నిత్యం చర్చలు జరుపుతూ తగిన సూచనలు చేస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. అయితే గత మూడు రోజుల నుంచి సహాయక చర్యల్లో వేగం పెరిగినట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ తెలిపారు. ఎంత ఖర్చయినా సరే మృతదేహాలు లభ్యమయ్యేంత వరకూ సహాయక చర్యలు కొనసాగుతాయని తెలిపారు. బంధువులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మృతదేహాలను త్వరలోనే వారికి అప్పగించేందుకు తాము నిరంతరం ప్రయత్నిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

# గచ్చిబౌలి వివాదంలో ఆ ఎంపీ ఎవరు..

హైదరాబాద్, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్)తెలంగాణలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రస్తుతం ఎఉఎఎల ఆధీనంలో ఉన్నట్టుగా చెబుతున్న 400 ఎకరాల భూమిని గ్యారంటీగా పెట్టి ఎఅఎఅఎ బ్యాంక్ నుంచి ప్రభుత్వం గతేడాది 10వేల కోట్ల రుణం తీసుకుంది. అయితే 30 వేల కోట్లకు పైగా విలువ చేసే ఈ భూములను సెక్యూరిటీగా పెట్టి కేవలం 10వేల కోట్ల రుణం తీసుకోవడంపై ప్రభుత్వం పునరాలోచనలో పడిందట.వీటి వేలం ద్వారా దాదాపు 30 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశముండటంతో అభివృద్ధి పనులు ప్రారంభించింది. ఇక్కడే మ్యాటర్ సీరియస్ టర్న్ తీసుకుంది.. భూయాజమాన్య హక్కుల విషయంలో ఊఅజకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య వివాదం చినికిచినికి గాలివానగా మారి సుప్రీంకోర్టు దాక వెళ్లింది.. ఇదో పెద్ద స్కామ్ అంటూ కేటీఆర్ పేల్చిన పొలిటికల్ ల్యాండ్‌మైన్ మరింత దుమారం రేపుతోంది. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఓ బీజేపీ ఎంపీకి ఈ భూముల వ్యవహారంతో సంబంధం ఉందనే కేటీఆర్ వ్యాఖ్యలతో కమలం పార్టీలో కలవరం మొదలైందని తెలుస్తోంది.మొత్తం 8 మంది ఎంపీలు ఉండగా, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. మిగిలిన ఆరుగురు ఎంపీల్లో ఎవరి ప్రమేయం ఇందులో ఉందనే డౌట్ బీజేపీలో డిబేట్ పాయింట్‌గా మారిందని తెలుస్తోంది.. ఆ ఆరుగురు ఎంపీలవైపు మిగతా రాజకీయపార్టీలతో పాటు సామాన్య జనం సైతం అనుమానంగా చూస్తున్నారట. 170 కోట్ల రూపాయల కమిషన్ కొట్టేసింది ఈయనంటే ఈయనంటు రాజకీయవర్గాల్లో పెద్ద చర్చే నడుస్తోందట..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలతో బీజేపీ ఎంపీలు తెగ ఇబ్బంది పడిపోతున్నారట. ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెప్పేస్తే బావుండేదని, సస్పెన్స్‌తో జనమంతా తమను అనుమానంగా చూస్తున్నారని వాపోతున్నారట బీజేపీ ఎంపీలు. ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందని సదరు ఎంపీలు మాట్లాడుకుంటున్నట్లు టాక్.. కేటీఆర్ ఆ ఎంపీ పేరు బైటపెట్టే వరకు నిందను అందరూ మోయాల్సిందేనా అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారంట.ఐతే ఈ సస్పెన్స్ కంటిన్యూ అవుతుందా? కేటీఆర్ ఆ ఎంపీ ఎవరో చెప్పేస్తారా? లేదంటే పొగబెట్టే రాజకీయంలో భాగంగా కేటీఆర్ ఆ కామెంట్స్ చేశారా అనేది తేలాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందేనేమో..

# పన్నీర్ సెల్వం కొత్త పార్టీ...

చెన్నై, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్)అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్ సెల్వం కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. పన్నీర్ సెల్వం రెండు సార్లు తమిళనాడు సీఎంగా పనిచేశారు. 2001లో అక్రమాస్తుల కేసులో జయలలిత అరెస్టయిన సందర్భంగా అనూహ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 2016లో జయలలిత ఆస్పత్రిలో ఉండగా మరోసారి సీఎంగా పనిచేశారు ఓపిఎస్. జయలలిత మరణం తర్వాత అనూహ్యంగా సీఎం పదవిని దక్కించుకున్నారు పళనీస్వామి. అప్పటి నుంచి అన్నాడీఎంకేలో.. ఓపిఎస్ వర్సెస్ ఈపిఎస్‌గా నడిచింది. పార్టీనీ దక్కించుకునేందుకు పన్నీర్ సెల్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జయలలిత మరణం తర్వాత డీఎంకే విజయంతో.. అన్నాడీఎంకే కాస్త ఆదరణ తగ్గింది. ఇదే సమయంలో పార్టీపై పట్టుసాధించి ఎఆఓఐ చీఫ్‌గా కొనసాగుతున్నారు పళనీస్వామి. ఇద్దరి మధ్య గొడవల కారణంగా.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పన్నీర్ సెల్వంను బహిష్కరించారు పళనీ. దాంతో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు.తమిళనాడులో రెండు బలమైన సామాజిక వర్గాలున్నాయి. దేవర్, గౌండర్ సామాజిక వర్గాలే ఏఐడీఎంకే ఓటు బ్యాంక్‌గా ఉన్నా?యి. దేవర్ సామాజిక వర్గానికి చెందిన నేత పన్నీర్ సెల్వం. దీంతో.. ఆయనకు ఏఐడీఎంకేలో అత్యధిక ప్రాధాన్యత ఏర్పడింది. గౌండర్ సామాజిక వర్గానికి చెందిన నేత పళనీస్వామి. ఓపీఎస్ బహిష్కరణతో.. దేవర్ సామాజిక వర్గం ఏఐడీఎంకేకు దూరమైందనే వాదన ఉంది. బహిష్కరణ తర్వాత.. తిరిగి అన్నాడీఎంకేలోకి రావాలని ప్రయత్నించారు పన్నీర్ సెల్వం. కానీ.. పళనీ, ఓపీఎస్ ప్రయత్నాలను తిప్పికొట్టారు. ఇటీవల అన్నాడీఎంకే నుంచి బీజేపీలో చేరిన దేవర్ సామాజికవర్గానికి చెందిన నైనార్ నాగేంద్రన్.. తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తమిళనాడులో బీజేపీ-ఏఐడీఎంకే కలిసి పోటీ చేయాలని నిర్ణయించడం, పళనీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడం వేగంగా జరిగిపోయాయి.భారతీయ జనత పార్టీతో పొత్తు కారణంగా.. దేవర్ వర్గాన్ని అన్నాడీఎంకేకు దగ్గర చేసుకునేందుకు నైనార్ నాగేంద్రన్ రూపంలో మంచి అవకాశం లభించింది. ఓపిఎస్ రీ ఎంట్రీ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఈపిఎస్.. లెక్క సరిపోతుందని చెప్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పన్నీర్ సెల్వంకు అపాయింట్మెంట్ దక్కింది. పళనీ ఒత్తిడితో చివరి నిమిషంలో మోదీ అపాయిట్మెంట్ రద్దయింది.దీంతో ఓపిఎస్ ముందు రెండే ఆప్షన్లు ఉన్నాయి. ఒకటి బీజేపీలో చేరడం, రెండు సొంతంగా పార్టీ ఏర్పాటు చేయడం. బీజేపీతో ఏఐడీఎంకే పొత్తుతో.. కాషాయ పార్టీలో పన్నీర్ చేరేందుకు పళనీ అడ్డుగా ఉన్నారు. ప్రధాని అపాయింట్‌మెంట్‌నే రద్దు చేయించిన పళనీ.. పన్నీర్‌ను బీజేపీలో చేర్చుకుంటే.. పొత్తు నుంచి బయటకు వస్తామని హెచ్చరించినట్లు తెలుస్తోంది. దీంతో బీజేపీ కూడా ఓపీఎస్‌ను లైట్ తీసుకుంటోంది.ఇక చివరి ఆప్షన్‌గా సొంత పార్టీ ఏర్పాటు చేయాలని పన్నీర్ సెల్వం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఢిల్లీలో పార్టీ రిజిస్ట్రేషన్ పనుల్లో ఓపిఎస్ తరపు నాయకులు బిజీగా ఉన్నారు. ఇప్పటికే విజయ్ పార్టీతో ఈసారి ఎలక్షన్స్‌లో తమిళనాట ట్రై యాంగిల్ ఫైట్ ఉండే అవకాశం ఉంది. ఇప్పుడు ఓపీఎస్ కూడా పార్టీ పెడితే.. ఓట్లు భారీగా చీలే అవకాశం ఉంది. పన్నీర్ వర్సెస్ పళనీగా తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి..!

# అగ్నిమాపక శాఖ వారోత్సవాలు ప్రారంభం.. ప్రజా భద్రతపై అవగాహన



శామీర్‌పేట, ఏప్రిల్ 14 : శామీర్‌పేట ఫైర్ స్టేషన్‌లో అగ్ని మాపక వారోత్సవాలు ఇవాళ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఫైర్ సర్వీస్ వీక్ పేరుతో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. వారోత్సవాల వాల్ పోస్టర్‌ను స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వెంకటరమణారెడ్డి శామీర్‌పేట సీఐ శ్రీనాథ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్మారక ఊరేగింపు, అగ్నిమాపక శాఖ త్యాగాలు, సేవలు, ప్రజా భద్రతపై అవగాహన కల్పించారు. ఈ పోస్టర్ ప్రజల్లో అగ్ని ప్రమాదాల నుండి రక్షించుకోవడానికి ముఖ్యమైన చర్యలు, ఎమర్జెన్సీ నంబర్లు, ఫైర్ సేఫ్టీ టిప్స్ తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనాథ్, ఎస్ఐ హారిక, మాజీ సర్పంచ్ కుమార్, వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎడపల్లిలో రక్తదాన శిబిరం.

ఎడపల్లి ఏప్రిల్ 14( లోకం తీరు). ఎడపల్లి గ్రామంలో వివేకానంద మంగల్పాడ్ చౌరస్తా వద్ద నేడు ఉదయం 10 గంటలకు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం శిబిరం స్వచ్ఛందంగా ఎడపల్లి మండల యువత ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని రెడ్ క్రాస్ ల్యాబ్ టెక్నీషియన్ కందునూరి నవీన్ గౌడ్ తెలియజేయడం జరిగింది.

## బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.





ఎడపల్లి ఏప్రిల్ 14( లోకం తీరు). ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాసరావు బిల్లా రామ్మోహన్ సీఎంఆర్ చెక్కులను సోమవారం అందజేశారు ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు అలాగే వడ్డేపల్లి గ్రామంలో కూడా సోమవారనీ రోజు సోమవారం కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా వడ్డేపల్లి మాజీ సర్పంచ్ సరిదాస్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన సభావాత్ సుజాత అనే మహిళా కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు

## బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

ఆర్మూర్ ఏప్రిల్ 14 (లోకం తీరు )సిపిఎం ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఆర్మూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు తరం సిపిఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ విశ్వారత్న బాబసాహెబ్ అంబేద్కర్ 134వఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాబ సాహెబ్ అంబేద్కర్ అందరివాడు అయన ఆలోచన, ఆచరణ ఆదర్శనీయం, అనుసరణీయం ప్రపంచం అయన సుట్టు తిరుగుతుంది ప్రపంచ వ్యాపితంగా నేటికీ పదిలక్షల పైబడి అయన విగ్రహాలు పెట్టినారు అని గుర్తు చేసినారు కొందరు ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ గారి కీర్తి ప్రతిష్టలను దిగజార్చేవిధంగా వ్యవహారిస్తున్నారు రాజకీయంగా బలపడటానికి, వారి భావజాలా వ్యాప్తికి కొందరికి రాజ్యాంగం అడ్డుగా మారడంతో దీనిని తొలగించాలని కుట్రలు చేస్తున్నారు అని అన్నారు అంబేద్కర్ కొందరి వాడిగా చేసే కుట్రలను బగ్నం చేసి సమసమాజ, సమతా మూర్తి గా బహుజన వాదులుగా మనమే ప్రపంచానికి మరో సారి పరిచయం చేయాలనీ కోరారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కలిసికట్టుగా ఉద్యమం చేసి అధికారంలోకి రావటానికి ప్రయత్నం చేయాల అప్పుడే నిజమైన అంబేద్కర్ ఆశయం సాధించినట్టు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు సమానత్వం కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎల్లయ్య నాయకులు కుల్దీప్ శర్మ, భామండ్ల రవి నవీద్ భాయ్, దండు శంకర్, రఫిక్ ఖాన్, లింబాద్రి, సురేష్, రమేష్,, రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు



# ఎడపల్లి మండలంలోని 17గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి.









ఎడపల్లి ఏప్రిల్ 14( లోకం తీరు). సోమవారం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శ్రీ మేతరి గంగాధర్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది.అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎడపల్లిగ్రామంలో ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అదేవిధంగా అంబేద్కర్ సంఘం భవనం నుండి మహిళలు మంగళ హారతుల తోటి డప్పు మేళలతో ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా రావడం జరిగిందిఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందికార్యక్రమంలో ఎడపల్లి గ్రామ రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు యువజన సంఘాల నాయకులు , వివిధ గణేష్ మండలి సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు ఆకుల శ్రీనివాస్ పిఎసిసి చైర్మన్ పోల మల్కా రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బంజ కామప్ప బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కందగట్ల రామచందర్ ఎడపల్లి ఎంపీటీసీ సభ్యులు నాయుడు పోతన మెకానిక్ రెడ్డి మాజీ కోఆప్షన్ మెంబర్ జహీర్ ఖాన్ రజక సంఘం అధ్యక్షులు మల్లెపూల శ్రీనివాస్ రెడ్డి కా సంఘం మండల అధ్యక్షులు నగేష్ సార్ , మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్,గోసంగి సంఘం అధ్యక్షులు శ్రీను, వీరముష్టి సంఘం అధ్యక్షులు సందీప్, సార్వజనిక్ గణేష్ మండలి సభ్యులు రఘు ముదిరాజ్, గౌడ సంఘం సభ్యులు రమణ గౌడ్, గంగపుత్ర సంఘం సభ్యులు వార్డ్ మెంబర్ గోపి, అంబేద్కర్ యువజన సంఘ కార్యవర్గం జగ్గరి నరేందర్, మజ్జారి మోహన్ కర్రోల గంగాధర్, అలికే పోచయ్య, మచికూరి గంగాధర్ , జగ్గారి మోహన్ ,బక్కోళ్ల శ్రీనివాస్ యువకులు సాయి చిరు, శివకుమార్, ఉమేష్ ,సందీప్ ప్రభాకర్, డప్పు కళాకారులు కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు గ్రామపంచాయతీ సెక్రటరీ నాగరాజు గౌడ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు అలాగే ఎమ్మార్వో ఆఫీస్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా జరిపారు సాటపూర్ గేట్లులో అంబేద్కర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి మండల దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీకృష్ణారెడ్డి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# రాజ్యాంగం స్ఫూర్తితో అభివృద్ధి దిశగా పయనం

### అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు









నిజామాబాద్, ఏప్రిల్ 14 (లోకంతీరు): భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో భారతదేశం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఫులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేడ్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఈ దిశగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఆధారంగానే నేడు శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు పని చేస్తున్నాయని, అందరికీ సమాన హక్కులు, ఫలాలు అందుతున్నాయన్నారు. సమానత్వం, సామాజిక న్యాయంతో పాటు అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.పుర ప్రముఖులతో కలిసి అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ, ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను, పదవులను చేపట్టగలుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ అన్ని వర్గాల వారికి హక్కులను కల్పిస్తున్నాయని, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు కూడా ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపర్చినవే అని గుర్తు చేశారు. మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎటువైపు చూసినా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.







# రెవెన్యూ క్లారిటీ...ఆ భూమంతా సర్కారుదే

హైదరాబాద్, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్) కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలతోపాటు..హెచ్‌సీయూకి కేటాయించిన భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు నియమించిన కమిటీకి నివేదిక ఇచ్చారు. ఇప్పటివరకూ ప్రభుత్వ రికార్డులలో హెచ్‌సీయూ పేరుతో పట్టాలేదని.. అవన్నీ ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో ఉన్నాయంటూ నివేదికలో పేర్కొన్నారు. 50 ఏళ్ల కిందట అప్పటి ప్రభుత్వం వర్సిటీ ఏర్పాటుకు అడ్వాన్స్ పొజిషన్ పద్దతిలో 2 వేల 375 ఎకరాలు ఇచ్చిందని తెలిపారు.కంచ గచ్చిబౌలి భూముల అంశంపై ప్రభుత్వం, పలు సంఘాలు, రాజకీయ నేతలతో వేర్వేరుగా భేటీ అయిన కమిటీ సభ్యులు చివరగా రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రెవెన్యూ రికార్డుల పరంగా అన్ని వివరాలు సమర్పించాలని అడగడంతో? రెవెన్యూ అధికారులు నివేదిక సిద్ధం చేసి కమిటీకి అందజేశారు. ఊఅజకు కేటాయించిన భూముల్లో ప్రభుత్వ, ప్రజా అవసరాల కోసం అప్పుడప్పుడూ అవసరమైన మేరకు తీసుకున్నామని రెవెన్యూ అధికారులు నివేదికలో తెలిపారు. ఇలా తీసుకున్న ప్రతిసారీ వర్సిటీ పరిపాలనా విభాగం అధికారులకు సమాచారం ఇచ్చామని చెప్పారు.క్రీడల అభివృద్ధి, ఇతర అవసరాలకు 2002, 2003 సంవత్సరాల్లో 534 ఎకరాలు ఊఅజ నుంచి తీసుకున్నామని రెవెన్యూ అధికారులు నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. ఇందులో ఎఓఉ అకాడమీస్ భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు, ప్రస్తుత ుఔఉూకు 134 ఎకరాలు అప్పటి ప్రభుత్వం కేటాయించింది. ఐఎంజీ సంస్థ ఒప్పందం ప్రకారం క్రీడల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో 2006లో 400 ఎకరాలను వెనక్కి తీసుకుంటూ అప్పటి ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసిందని నివేదికలో పేర్కొన్నారు. 534 ఎకరాలకు బదులుగా గోపన్‌పల్లిలో 397 ఎకరాలు ఊఅజకు తిరిగిచ్చామంటూ.. వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను నివేదికతో పాటు పొందుపరిచారు.తమకు కేటాయించిన 400 ఎకరాల భూములను తిరిగివ్వాలంటూ ఐఎంజీ భారత్ సంస్థ 2006లో వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. స్టే విధించిందని, అప్పటి నుంచి ఆ భూములను ఎవరూ పట్టించుకోకపోవడంతో చెట్లు, పొదలు పెరిగాయని అధికారులు నివేదికలో వెల్లడించారు. ఆ భూములు ప్రభుత్వానివేనని 2024 మార్చిలో హైకోర్టు, 2024 జూన్‌లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాయని తెలిపారు.ఇదిలా ఉంటే.. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వివాదం పరిష్కార మార్గాలపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ జయేశ్‌రంజన్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెకర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియల్, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు శనివారం రాత్రి ఢిల్లీకి వెళ్లారు.సుప్రీంకోర్టుకు చీఫ్ సెక్రటరీ సమర్పించాల్సిన కౌంటర్ అఫిడవిట్, ఈ నెల 16న జరగనున్న విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున వినిపించాల్సిన వాదనలపై సీనియర్ న్యాయవాదులతో రెండు మూడు రోజుల పాటు సంప్రదింపులు జరుపనున్నారు. తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు పనులన్నింటినీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి. దీనికి తోడు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీని ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక ఇవ్వాలని ఆదేశించిందిముగ్గురు సభ్యుల బృందం ఆభూముల్లో పర్యటించి, అక్కడి జీవ వైవిధ్యాన్ని, చెట్లు నరికివేసిన దృశ్యాలను, వన్యప్రాణుల సంచారాన్ని, పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని అధ్యయనం చేసింది. సెంట్రల్ వర్సిటీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులతో కమిటీ విడివిడిగా సమావేశమైంది. ఈ భూముల్లో ప్రభుత్వం చేపట్టిన పనులపై చీఫ్ సెక్రటరీ సహా వివిధ విభాగాల అధికారులతో రివ్యూ నిర్వహించారు.

# సినిమా తీరు

## అక్కినేని ఫ్యాన్స్‌కి మరో వంద కోట్ల మూవీ...!



: అక్కినేని ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురు చూస్తున్న వంద కోట్ల సినిమాను నాగ చైతన్య తీసుకు వచ్చాడు. ఈ ఏడాది ఆరంభంలోనే నాగ చైతన్య 'తండేల్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుని రూ.100 కోట్లకు పైగా వసూళ్లు దక్కించుకున్నాడు. విడుదలైన వెంటనే ఆన్‌లైన్‌లో సినిమా లీక్ అయింది. అలా జరగకుండా ఉంటే కచ్చితంగా సినిమాకు మరింత భారీగా వసూళ్లు నమోదు అయ్యేవి. అక్కినేని ఫ్యాన్స్ కాలర్ ఎగురవేసుకునే రేంజ్‌లో తండేల్ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా తండేల్ సినిమాలో నాగ చైతన్య నటనకు మంచి మార్కులు పడ్డాయి. తండేల్ సినిమా తర్వాత చైతూ చేయబోతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. నెగిటివ్ టాక్ ను డామినేట్ చేస్తున్న స్టార్ పవర్ ఇప్పటికే నాగ చైతన్య తదుపరి సినిమా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో రూపొందుతోంది. 'విరూపాక్ష' సినిమాతో వంద కోట్ల క్లబ్‌లో చోటు సంపాదించుకున్న కార్తీక్ వర్మ దండు ప్రస్తుతం నాగ చైతన్య కోసం విభిన్నమైన కమర్షియల్ థ్రిల్లర్ స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నాడట. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం స్క్రిప్ట్ వర్క్ దాదాపు ఆరు నెలలుగా సాగుతోంది. తండేల్ సినిమా విడుదల అయ్యి, మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు కార్తీక్ వర్మ మరింత బాధ్యతతో, సీరియస్‌గా స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నట్లు చెబుతున్నారు. అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా స్క్రిప్ట్ ఉంటుందని తెలుస్తోంది. కార్తీక్ వర్మ దండు పై నమ్మకంతో నాగ చైతన్య తన ఫిజిక్‌ను భారీగా మార్చుకుంటున్నాడని తెలుస్తోంది. దాంతో సినిమాలో చైతూ విభిన్నంగా కనిపించబోతున్నాడు. ఈమధ్య కాలంలో నాగ చైతన్య తండేల్ కోసం జుట్టు, గడ్డం బాగా పెంచిన విషయం తెల్సిందే. కార్తీక్ వర్మ దండు సినిమా కోసం పూర్తి వైవిధ్యభరిత లుక్‌లో కనిపిస్తాడని, అందుకోసం ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలుస్తోంది. అతి త్వరలోనే సినిమాకు సంబంధించిన ప్రకటన రావడంతో పాటు, ప్రీ ప్రొడక్షన్ వర్క్ ముగించి షూటింగ్‌ను సైతం మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాదిలో సినిమా విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తుంది. సాంగ్ తండేల్ సినిమా తర్వాత నాగ చైతన్య సినిమా అనగానే మినిమం అంచనాలు ఉంటాయి. ఆ అంచనాలను రీచ్ అయితే కచ్చితంగా వంద కోట్ల క్లబ్‌లో మరోసారి నాగ చైతన్య కు చోటు దక్కడం ఖాయం. పైగా కార్తీక్ వర్మ దండు గత చిత్రం విరూపాక్ష భారీ విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా నాగ చైతన్యకు అది కూడా కలిసి వస్తుందని అక్కినేని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకుని ఉన్నారు. అన్ని పాజిటివ్ వైబ్స్ ఉన్న కారణంగా సినిమాకు కచ్చితంగా వంద కోట్ల వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయనిపిస్తుంది. అక్కినేని ఫ్యాన్స్ కి నాగ చైతన్య బ్యాక్ టు బ్యాక్ వంద కోట్ల సినిమాలను అందించడం కన్ఫర్మ్ అనే మీడియా సర్కిల్స్‌లోనూ చర్చ జరుగుతోంది. ఈ సినిమాకు వృషకర్మ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. థ్రిల్లర్, హర్రర్ కాన్సెప్ట్ ఈమధ్య సక్సెస్‌లను దక్కించుకుంటున్నాయి. కనుక నాగ చైతన్యకు అది కూడా కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు.

## వావ్.. ఇడియట్ సౌండ్ తో మాస్ జాతర సాంగ్

మాస్ మహారాజా రవితేజ అభిమానులకు ఓ మ్యూజికల్ ట్రీట్ రెడీగా ఉంది. రవితేజ, శ్రీలీల జంటగా వస్తున్న కొత్త చిత్రం మాస్ జాతర నుంచి 'తూ మేరా లవర్' అనే ఫస్ట్ సింగిల్ ప్రోమో విడుదలయ్యింది. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా జూలైలో థియేటర్లకు రాబోతున్నట్టు సమాచారం. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ పాట ప్రమోకి ఓ ప్రత్యేక హైప్ ఏర్పడింది.ఎందుకంటే, ఇది 'ఇడియట్' సినిమా నుంచి 'చుపులతో' అనే సాంగ్ ట్యూన్‌ను రీ యూజ్ చేసినట్టు అనిపిస్తోంది. ఇది మ్యూజికల్ రీక్రియేషన్ మాత్రమేనా? లేక అసలు పాటనే తీసుకువచ్చారా? అన్నదానిపై క్లారిటీ రాలేదు కానీ ఈ బజ్ మాత్రం భారీగా నడుస్తోంది. ప్రోమోలో శ్రీలీల తన గ్లామర్ తో స్క్రీన్‌ని బంగారు వెలుగులా మెరిపించింది. రవితేజ ఎప్పటిలాగే ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఈ పాటను భీమ్స్ సెసిరోలియో కంపోజ్ చేయగా, మొత్తం పాట ఏప్రిల్ 14న విడుదల కానుంది. ప్రస్తుతం ఇదే టాక్ ట్రాక్‌గా మారి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. సామజవరగమన సినిమాకు రైటర్‌గా గా వర్క్ చేసిన భాను భోగవరపు ఈ సినిమాతో డైరెక్షన్‌లోకి అడుగుపెడుతున్నాడు. రవితేజ పోలీస్ అవతారంలో మరోసారి మాస్ రోల్ లో కనిపించబోతున్నాడని తెలుస్తోంది. మాస్ జాతర షూటింగ్ దాదాపుగా చివరి దశలో ఉందని టీమ్ వెల్లడించింది. త్వరలోనే ఆఫీషియల్ రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్




సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవితేజ కెరీర్‌లో మళ్లీ ఓ మాస్ ఫెస్టివల్‌ని తెచ్చే ప్రయత్నంగా ఈ చిత్రాన్ని చూస్తున్నారు. పాట బజ్, ప్రోమో వీడియో, మాస్ ఆడియెన్స్‌కు బాగా కనెక్ట్ అవుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక సినిమాను జూన్ లోనే విడుదల చేసే అవకాశం ఉంది. మొదట సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నారు. కానీ మధ్యలో రవితేజ గాయపడడంతో బ్రేక్ తీసుకు రావాల్సి వచ్చింది. అనంతరం జెట్ స్పీడ్ లో ఫినిష్ చేసి సమ్మర్ మిడ్ లోనే విడుదల చేయాలాని చూసినప్పటికీ వర్కౌట్ కాలేదు. ఇక జూన్ మధ్యలో గ్రాండ్ గా విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారు. ఇక న్యూ డేట్ పై ఎప్పుడు క్లారిటీ ఇస్తారో చూడాలి.

## తుట్టెలు తుట్టెలుగా జుట్టు రాలుతుందా.. ఇక చింతించకండి.. ఉదయాన్నే ఇది ట్రై చేయండి.!

కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్




కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. అయితే ఈ జబ్బులు గ్యారెంటీ " శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది: కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: కరివేపాకు నీరు మధుమేహం ఉన్నవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కరివేపాకులో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడానికి , గ్లూకోజ్ శోషణను తగ్గించడానికి సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవచ్చు. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: బరువు తగ్గాలనుకునే వారికి కరివేపాకు నీరు అద్భుతమైన పానీయం. ఇది జీవక్రియను పెంచడానికి, కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. కరివేపాకులో కొవ్వును కరిగించే గుణాలు ఉన్నాయి. ఇది శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కరివేపాకు నీరు తక్కువ కేలరీల పానీయం , ఇది ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది, ఇది అతిగా తినడాన్ని నివారించడానికి సహాయపడుతుంది.జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: కరివేపాకు నీరు చర్మ ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది చర్మాన్ని శుభ్రపరచడానికి, మచ్చలను తగ్గించడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి, ఇవి చర్మ వ్యాధులను నివారించడానికి సహాయపడతాయి. కరివేపాకు నీరు మొటిమలు, మచ్చలు, ఇతర చర్మ సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది ఎంత డేంజరో తెలుసా?" కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది: కరివేపాకు నీరు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే గుణాలు ఉన్నాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: కరివేపాకు నీరు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు , విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. రోగనిరోధక శక్తి పెరగడం వల్ల శరీరం వ్యాధులతో పోరాడటానికి , ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. కరివేపాకు నీటిని ఎలా తయారు చేయాలి: కరివేపాకు నీటిని తయారు చేయడం చాలా సులభం. ఒక గ్లాసు నీటిలో 10-15 కరివేపాకు ఆకులను వేసి, 5-10 నిమిషాలు మరిగించండి.

## రష్మిక వెకేషన్ కోసం ఆ దేశానికే ఎందుకు?

సాటి కథానాయికలతో పోలిస్తే రష్మిక అదృష్టం ఓకింత ఎక్కువ. పూజా హెగ్డే, కియరా అద్వాణీ లాంటి పోటీ నాయికలతో పోల్చినా లక్ ఫేవర్ చేసింది ఈ భామకు మాత్రమే. కెరీర్ ప్రారంభించిన నాలుగైదేళ్లకే పెద్ద స్టార్ అయిపోయింది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా ఏల్తోంది. తెలుగు, హిందీ చిత్రపరిశ్రమల్లో బిజీ నాయికగా ఓ వెలుగు వెలుగుతోంది. గడిచిన రెండేళ్లుగా వరుస పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ క్షణం తీరిక లేకుండా గడిపింది. ఇంతకాలానికి ఒక చిన్న గ్యాప్ లో ఒమన్ కి వెకేషన్ కోసం వెళ్లింది. అక్కడ ఎగ్జోటిక్ లొకేషన్ల నుంచి తన అద్భుతమైన ఫోటోగ్రాఫ్స్ ని రష్మిక షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. తాజాగా నల్లటి ట్యాంక్ టాప్ లేయర్డ్ ఎరుపు చొక్కా, తెల్ల ప్యాంటు, స్నీకర్లు ధరించి కనిపించింది. దీనికి కూల్ బ్లూ టోపీని జత చేసి స్టైలిష్‌గా కనిపించింది. సంధ్యా సమయం లేలేత కిరణాలతో ఆకాశం ఎరుపెక్కగా ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. ఒకేసారి రెండు మూడు సినిమాల్లో నటించడం అంటే ఊరిపాడని షెడ్యూళ్లను ఎదుర్కోవడమే. ఈ అలసట నుంచి బయటపడేందుకు అప్పుడప్పుడు ఇలాంటి జాలీ ట్రిప్స్ అవసరం. విదేశీ విహార యాత్రలో రష్మిక సేద దీరుతోంది. తదుపరి ఈ భామ 'గర్ల్‌ఫ్రెండ్'లో కనిపిస్తుంది. పుష్ప 3లోను రష్మిక నటిస్తుంది.



## అందానికే మరో అందం....



## డియర్ ఉమ' ట్రైలర్.. సమ్ థింగ్ స్పెషల్ అనేలా..

తెలుగమ్మాయి సుమయ రెడ్డి తన ఆల్ రౌండర్ టాలెంట్ తో ఇండస్ట్రీలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. రైటర్‌గా కథను రాసి, నిర్మాతగా డబ్బు పెట్టి, హీరోయిన్‌గా నటిస్తూ 'డియర్ ఉమ' అనే చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 18న విడుదలకాబోతుండగా, ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం మాట్లాడిన మాటలు సినిమాపై మంచి అంచనాలు పెంచాయి. ఇందులో హీరోగా పృథ్వీ అంబర్ నటించగా, దర్శకత్వం సాయి రాజేష్ మహాదేవ్ వహించారు. ట్రైలర్ చూస్తే సమ్ థింగ్ స్పెషల్ అనేలా ఉంది. హీరో ఒక సింగర్ కావాలని, హీరోయిన్ ఒక డాక్టర్ కావాలని కలలు కంటారు. అయితే ఇద్దరికి ఎదురైన సంఘటనల నేపథ్యంలో కథ నడవనుందని అర్థమవుతోంది. కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార ధోరణిపై ఓ బలమైన సందేశాన్ని సినిమాలో చూపించబోతున్నట్టు ట్రైలర్ నుంచే స్పష్టమవుతోంది. రథన్ సంగీతం, రాజ్ తోట సినిమాటోగ్రఫీ కూడా సినిమాకు హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా సుమయ రెడ్డి మాట్లాడుతూ.. "ఓ మంచి కంటెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా చేశాను. కథ రాస్తున్నప్పుడు ఎంతో విశ్వాసంతో ముందుకు వెళ్లాను. నిర్మాత దొరకకపోయినా, మా అమ్మ నా వెనుక నిలిచింది. ఇది మా ఫ్యామిలీ టీం వర్క్. అందరూ కలసి చేశాం. ఏప్రిల్ 18న మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి" అని పేర్కొన్నారు. హీరో పృథ్వీ అంబర్ మాట్లాడుతూ.. "తెలుగులో ఇది నా ఫస్ట్ మూవీ. సుమయ మామూలు హీరోయిన్ కాదు. రైటర్, ప్రొడ్యూసర్‌గా కూడా ఎంత కష్టపడారో చూశాను. నాకు 'దియా' సినిమా తర్వాత మంచి ఫాలోయింగ్ వచ్చింది. ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల మళ్లీ కలవాలన్న ఆశ ఉంది" అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ రథన్ మాట్లాడుతూ.. "సుమయలో ఉన్న ప్యాషన్ నన్ను ఆకట్టుకుంది. మంచి కంటెంట్‌తో చేసిన సినిమా ఇది. పాటలు, ఆర్ఆర్ అన్నీ బాగా వచ్చాయి. మిగతా టీం కూడా ఎంతో శ్రమించి ఈ సినిమా చేశారని చెప్పగలను. ఏప్రిల్ 18న థియేటర్‌కు రండి.. 'డియర్ ఉమ'ను చూసి మాకు విజయాన్ని అందించండి" అని కోరారు. మరి ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి. 'డియర్ ఉమ' ట్రైలర్.. సమ్ థింగ్ స్పెషల్ అనేలా..
తెలుగమ్మాయి సుమయ రెడ్డి తన ఆల్ రౌండర్ టాలెంట్ తో ఇండస్ట్రీలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. రైటర్‌గా కథను రాసి, నిర్మాతగా డబ్బు పెట్టి, హీరోయిన్‌గా నటిస్తూ 'డియర్ ఉమ' అనే చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 18న విడుదలకాబోతుండగా, ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం మాట్లాడిన మాటలు సినిమాపై మంచి అంచనాలు పెంచాయి. ఇందులో హీరోగా పృథ్వీ అంబర్ నటించగా, దర్శకత్వం సాయి రాజేష్ మహాదేవ్ వహించారు. ట్రైలర్ చూస్తే సమ్ థింగ్ స్పెషల్ అనేలా ఉంది. హీరో ఒక సింగర్ కావాలని, హీరోయిన్ ఒక డాక్టర్ కావాలని కలలు కంటారు. అయితే ఇద్దరికి ఎదురైన సంఘటనల నేపథ్యంలో కథ నడవనుందని అర్థమవుతోంది. కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార ధోరణిపై ఓ బలమైన సందేశాన్ని సినిమాలో చూపించబోతున్నట్టు ట్రైలర్ నుంచే స్పష్టమవుతోంది. రథన్ సంగీతం, రాజ్ తోట సినిమాటోగ్రఫీ కూడా సినిమాకు హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా సుమయ రెడ్డి మాట్లాడుతూ.. "ఓ మంచి కంటెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా చేశాను. కథ రాస్తున్నప్పుడు ఎంతో విశ్వాసంతో ముందుకు వెళ్లాను. నిర్మాత దొరకకపోయినా, మా అమ్మ నా వెనుక నిలిచింది. ఇది మా ఫ్యామిలీ టీం వర్క్. అందరూ కలసి చేశాం. ఏప్రిల్ 18న మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి" అని పేర్కొన్నారు. హీరో పృథ్వీ అంబర్ మాట్లాడుతూ.. "తెలుగులో ఇది నా ఫస్ట్ మూవీ. సుమయ మామూలు హీరోయిన్ కాదు. రైటర్, ప్రొడ్యూసర్‌గా కూడా ఎంత కష్టపడారో చూశాను. నాకు 'దియా' సినిమా తర్వాత మంచి ఫాలోయింగ్ వచ్చింది. ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల మళ్లీ కలవాలన్న ఆశ ఉంది" అన్నారు.

## కావ్య మారన్ సో స్వీట్.. వారిలా కాదు: భువనేశ్వర్ కుమార్





సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్‌పై ఆ జట్టు మాజీ పేసర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) బౌలర్ భువనేశ్వర్ కుమార్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఆమె చాలా మంచిదని, ఆటగాళ్లకు ఎప్పుడూ అండగా నిలిచేదని తెలిపాడు. ఐపీఎల్ 2014 నుంచి ఐపీఎల్ 2024 సీజన్ వరకు మొత్తం 11 ఏళ్ల పాటు ఆరెంజ్ ఆర్మీకి ప్రాతినిథ్యం వహించిన భువనేశ్వర్ కుమార్ తాజా సీజన్‌లో ఆర్‌సీబీకి ఆడుతున్నాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును వీడటంపై అతను తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. 11 సీజన్ల పాటు ఆ జట్టుకు ఆడి.. ఆర్‌సీబీలోకి రావడం కొంచెం కష్టంగానే ఉందని చెప్పాడు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ గురించి భువీ మాట్లాడిన ఓ పాత వీడియోను ఆరెంజ్ ఈర్మీ ఫ్యాన్స్ వైరల్ చేస్తున్నారు. ఈ వీడియోలో కావ్య మారన్‌ను భువనేశ్వర్ కుమార్ ఆకాశానికెత్తాడు.అభిషేక్ శర్మ సెంచరీ సెలెబ్రేషన్స్.. ఆ పేపర్‌లో ఏం రాసి ఉందంటే..?"అభిషేక్ శర్మ సెంచరీ సెలెబ్రేషన్స్.. ఆ పేపర్‌లో ఏం రాసి ఉందంటే..?"జట్టు ప్రదర్శనతో కావ్య మారన్ తీవ్ర బాధకు గురైనా, కలత చెందినా ఏ రోజు కూడా ఆటగాళ్లను ఒక్క మాట అనలేదని తెలిపాడు. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినా.. ఏ రోజు కూడా టీమ్ సెలెక్షన్, ఆన్ ఫీల్డ్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదన్నాడు.'కావ్యమారన్ జట్టు ఓనర్. ఆమె ఈ జట్టు కోసం ఎంతో పెట్టుబడి పెట్టారు. వరుస పరాజయాలు ఎదురైతే ఆటగాళ్లలానే ఓనర్ కూడా ఎంతో మానసిక వేదనకు గురవుతారు. కానీ ఏ రోజు కావ్య మారన్ ఒక్క ఆటగాడిని కూడా ప్రత్యక్షంగా.. పరోక్షంగా ప్రశ్నించలేదు. కోచ్‌ల పనితీరును తప్పుబట్టలేదు. మేం బాగా ఆడకపోయినా.. మాకు అండగానే నిలిచింది.'అని భువనేశ్వర్ కుమార్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్‌లో పాపులారిటీ కలిగిన జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒకటి. ఆ జట్టు విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు ఓనర్ కావ్య మారన్ తీరు సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఐపీఎల్ 2016 నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ వ్యవహారాలను చూస్తున్న కావ్య మారన్.. ప్రతీ సీజన్‌లో తమ జట్టు ఆడే మ్యాచ్‌లకు హాజరై సందడి చేస్తోంది. మెగా వేలంలోనూ తెలివిగా వ్యవహరించి ఆటగాళ్లను కొనుగోలు చేస్తోంది. కావ్య మారన్ కోసమే మ్యాచ్‌లకు వచ్చే ఆటగాళ్లు కూడా చాలా మంది ఉన్నారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 6 మ్యాచ్‌ల్లో 2 విజయాలు సాధించింది.

### నా 9 ఏళ్ల కూతురు కోసమే ఇలా చేశా..!: ముంబయి 'కర్ణ్'డు

విజయానికి ఆఖరి 9 బంతుల్లో మరో 15 పరుగులు అవసరం. దీంతో ముంబయి ఇండియన్స్ పై ఛేదనలో దిల్లీ క్యాపిటల్స్ దే విజయం అని అంతా అనుకున్నారు. కానీ ఒక్కసారిగా కథ మారిపోయింది. గెలుపు ముంగిట ఉన్న దిల్లీకి రనౌట్లు కొంప ముంచాయి. వరుసగా మూడు బంతుల్లో ముగ్గురు బ్యాటర్లు రనౌట్ అవ్వడంతో దిల్లీ కథ ముగిసి.. ముంబయి విజయం సాధించింది.అయితే ఈ విజయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన కర్ణ్ శర్మ కూడా (3/36) అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్‌ను ముంబయి వైపునకు తిప్పాడు. ముంబయి ఇండియన్స్..

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.